
# టర్నోవర్ ప్యాంట్


***ఈరోజు మనం మీకోసం ఆలాంటి ఒకదాన్ని స్ట్రెచ్ ఫ్యాబ్రిక్ తో, సౌకర్యం కోసం మార్చేసిన వెయిస్ట్ బెల్ట్ తో కుట్టటం ఎలాగో నేర్చుకుందాం***
















## కావాల్సిన మెటీరియల్

1.5 మీటర్ల 60 అంగుళాల వెడల్పుతో ప్యాంట్ కి సాగే ఫ్యాబ్రిక్

ఒక మీటర్ సాగే ఫ్యాబ్రిక్ వెయిస్ట్ బాండ్ కోసం
టర్నోవర్ ప్యాంట్స్ కోసం టెంప్లేట్, దాన్ని మా వెబ్ సైట్ www.ushasew.com నుంచి డౌన్లోడ్ చేసుకోవచ్చు.
మార్కర్
ఒక కత్తెర
ఫ్యాబ్రిక్ కి మ్యాచ్ అయ్యే దారాలు

ఈ వీడియోలో మీరు టెంప్లేట్ మార్కింగ్, ఫ్రంట్ కటింగ్  ప్యాంట్ బ్యాక్ కటింగ్ తో పాటు వెయిస్ట్ బాండ్ కటింగ్ ని నేర్చుకుంటారు. అలాగే ఫ్రంట్, బ్యాక్ క్రోచ్ లైన్స్ ఫినిషింగ్ ని, కుట్టటం నేర్చుకుంటారు. అలాగే కాలు లోపలి, బయటి వైపు కుట్లుని కుట్టటం. వెయిస్ట్ బ్యాండ్ ని సిద్ధంచేసుకోవటం, దాన్ని ప్యాంట్స్ మీద కుట్టటం, హెమ్ లైన్ ఫినిషింగ్ ని నేర్చుకుంటారు.

టేబుల్ మీద ప్యాంట్ ఫ్యాబ్రిక్ ని పరవడంతో మొదలుపెడదాం. మీ ఫ్యాబ్రిక్ ని సగానికి మడుచుకోవాలి, అంటే రాంగ్ సైడ్ మీవైపుకి ఉండాలి, ఫ్యాబ్రిక్ రైట్ సైడ్ ఒకదానికొకటి ఎదురెదురుగా ఉండాలి.

## స్టెప్ 1, టెంప్లేట్ మార్కింగ్ ఇంకా కటింగ్

ఇప్పుడు www.ushasew.com నుండి డౌన్లోడ్ చేసుకున్న ఫ్రంట్ ఇంకా బ్యాక్ టెంప్లేట్స్ రెండిటినీ దానిపైన పరవండి. కొన్ని బీడెడ్ పిన్స్ తో అవి కదలకుండా రెండు టెంప్లేట్స్ కి పిన్ పెట్టాలి. ఫ్యాబ్రిక్ పొరల గుండా పిన్ వెళ్ళిందా అని చూసుకోండి.

మార్కింగ్ పెన్ తీసుకుని ఫ్యాబ్రిక్ మీద టెంప్లేట్ అవుట్ లైన్ గీసుకోవాలి. ఇలాగే రెండిటికి అంటే టెంప్లేట్ ఫ్రంట్ ఇంకా బ్యాక్ కి చేసుకోవాలి. ఇప్పుడు టెంప్లేట్స్ కి ఉన్న పిన్నులు తీసేసి, వాటిని పక్కన పెట్టుకోండి. ఆ తర్వాత కత్తెర తీసుకుని మార్కులు గీస్తున్న దానివెంటే కట్ చేసుకోండి. చెయ్యి కదలకుండా ఖచ్చితంగా కట్ చేసుకోవాలి, ఎందుకంటే అంచులు కొంచెం కష్టంగా ఉంటాయి.

మీరు కత్తిరించిన ముక్కలు ఇలా ఉండాలి.





ఇప్పుడు మనం వెయిస్ట్ బాండ్ మీద పనిచేద్దాం. వెయిస్ట్ బ్యాండ్ కోసం మెటీరియల్ ని తీసుకుని, దాన్ని సగానికి మడుచుకోవాలి. www.ushasew.com నుండి డౌన్ లోడ్ చేసుకున్న టెంప్లేట్ ని తీసుకుని ఫ్యాబ్రిక్ మీద పెట్టాలి. క్యాస్ విషయంలో జాగ్రత్తగా ఉండాలి, అక్కడే వెయిస్ట్ బ్యాండ్ పొడవు, వెయిస్ట్ రౌండ్ ని గుర్తుపెట్టి ఉంటాయి. ఇప్పుడు బీడెడ్ పిన్స్ తో టెంప్లేట్ ని పిన్ చేసుకోవాలి.ఇప్పుడు కొలతలను చూద్దాం.ఇది అయ్యాక, మార్కింగ్ పెన్ తీసుకుని ఫ్యాబ్రిక్ మీద టెంప్లేట్ ని ట్రేస్ చేసుకోవాలి. ఆ తర్వాత టెంప్లేట్ పిన్స్ తీసేసి, గీసుకున్న మార్కుల వెంటే కత్తెరతో కట్ చేసుకోవాలి. చేతిని కదల్చకుండా జాగ్రత్తగా కట్ చేసుకోవాలి.


## స్టెప్ 2 క్రోచ్ ఏరియాని కుట్టటం



ముందు మనం ఫ్రంట్ ఇంకా బ్యాక్ పీసుల క్రోచ్ ఏరియాని విడివిడిగా ఎలా కుట్టాలో ఈ వీడియోలో చూసి కుడదాం. మళ్ళీ బీడెడ్ పిన్స్ తీసుకుని క్రోచ్ ఏరియా ముక్కలు కదలకుండా ఉండటానికి వాటికి పిన్నులు పెట్టాలి.




ఇప్పుడు ఆ ముక్కలను మన ఉషా జనోమ్ డ్రీమ్ మేకర్ 120 కుట్టుమిషన్ దగ్గరకు తీసుకువెళ్దాం. ప్రెస్సర్ ఫూట్ తో క్రోచ్ ఏరియాని సరిగ్గా పెట్టుకోవాలి. స్ట్రయిట్ కుట్టు కోసం స్టిచ్ పాటర్న్ ని సెంటర్ ప్యాడ్ మీద మోడ్ 1 ని సెలక్ట్ చేసుకోండి, తర్వాత స్టిచ్ లెంగ్త్ ని 2.2 కి సెట్ చేసుకుని ఇక కుట్టటానికి స్టార్ట్ బటన్ ని ప్రెస్ చేయండి. కుడుతున్నప్పుడు పిన్స్ తీసేయండి. మొదట్లోను, చివర్లోను కుట్లు వేసేటప్పుడు అవి కదలకుండా గట్టిగా ఉండటానికి రివర్స్ స్టిచ్ బటన్ ని ఉపయోగించటం మాత్రం మర్చిపోకండి.






తర్వాత, అంచులు చక్కగా కనిపించటానికి ఫ్రేయెడ్ అంచులని ఇవ్వడానికి మెషిన్ లో ఉన్న జిగ్ జాగ్ అంశాన్ని ఉపయోగించుకుందాం. జిగ్ జాగ్ స్విచ్ బటన్ ని ప్రెస్ చేయండి, స్టిచ్ విడ్త్ ని 4.5 కి, స్టిచ్ లెంగ్త్ ని 2 కి సెట్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టాలి. ఇక్కడ వీటికి మీరు రివర్స్ కుట్లు వేయాల్సిన పనిలేదు.





మీ చివరి కుట్లు ఈ విధంగా ఉండాలి. ఇప్పుడు ఆ ముక్కని తీసి పక్కన పెట్టి మరొక దానిని కుట్టుకోవాలి. దీని క్రోచ్ ఏరియాని కుట్టటానికి కూడా సరిగ్గా ఇదే పద్ధతిని ఉపయోగిస్తాం.
శభాష్ ! క్రోచ్ ఏరియాని కుట్టటం దీనితో పూర్తైపోయింది. మనం తరువాతి స్టెప్ కి వెళ్లడానికి ముందు, మన కుట్లు ఎలా ఉన్నాయో పరీక్షిద్దాం

## స్టెప్ 3 -సైడ్ సీమ్స్ తో పాటు ముందు, వెనుక కుట్టటం


తరువాతి స్టెప్ లో సైడ్ సీమ్స్ కుట్టటం ఉంటుంది. ప్యాంట్ వెనుక ముక్కని తెరిచి, దాన్ని టేబుల్ పైన పరవాలి, ఆ తర్వాత దానిపైన రైట్ సైడ్ రైట్ సైడ్ పైపే ఉండేలాగా ఫ్రంట్ ముక్కని పరవాలి. మీరు ఈ రెండిటిని కలిపి సరిగ్గా ఉంచి, అవి కదలకుండా బీడెడ్ పిన్స్ ని పెట్టుకోవాలి. ప్యాంట్ సైడ్ సీమ్స్ చివరి వరకు పిన్స్ పెట్టుకోవాలి. అంచులు సరిగ్గా ఉండేలాగా, ఏ హెచ్చుతగ్గులు లేకుండా చూసుకోవాలి.
అది అయ్యాక, ఈ వీడియోలో చూపిస్తున్నట్టుగా సరిగ్గా ఇదే విధంగా లోపలి సీమ్స్ కూడా పిన్స్ పెట్టుకోవాలి. కుట్లు వేసేటప్పుడు క్రోచ్ సీమ్స్ ఇన్నర్ సీమ్స్ అంతా చక్కగా సాఫీగా కుట్లు పడే విధంగా మ్యాచ్ చేసుకుంటూ కుట్లు వేసుకోవాలి. ఇప్పుడు మనం వీటిని కలిపి కుడదాం. ప్రెస్సర్ ఫూట్ తో బయటి సీమ్ అంచుని అలైన్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టాలి.






కుడుతున్నప్పుడే బీడెడ్ పిన్స్ తీసేసుకోవాలి. ప్యాంట్స్ చివరికి వచ్చేంత వరకు కుట్లు వేసుకోవాలి.

సరిగ్గా కుడితే కనుక, మీ కుట్లు ఈవిధంగా ఉండాలి. ఇదే విధంగా మనం ప్యాంట్స్ ఇంకో వైపున కూడా కుట్టాలి. పైనుండి కుట్టటం మొదలుపెట్టి కింది వరకు స్టడీగా ఉండేలా కుట్టాలి. పిన్నులు ఉన్నాయి కాబట్టి కుట్టేటప్పుడు జాగ్రత్తగా కుట్టాలి. మనం బయటి సీమ్ పని పూర్తి చేసాం. ఇప్పుడు లోపలి సీమ్ విషయానికొద్దాం, బాటం నుండి మొదలుపెట్టి నెమ్మదిగా టాప్ వరకూ రావాలి. అద్భుతమైన ఇన్నర్ సీమ్ రహస్యం మొత్తంగా ఉన్న ఇలాంటి కుట్టే. కాబట్టి, క్రోచ్ ఏరియాకి వచ్చినప్పుడు ఆపకుండా అలాగే మరోవైపు కూడా కుట్టటం కొనసాగించాలి. కుట్టటం అయ్యాక, దారం కట్ చేసి, మీ కుట్లు పరిశీలించుకోండి, అవి ఈ విధంగా ఉండాలి.

ఇప్పుడు ఫ్రేయ్డ్ ఎడ్జెస్ విషయానికొద్దాం, ఇన్నర్ సీమ్ కి, అవుటర్ సీమ్ కి రెండిటికీ జిగ్ జాగ్ చేద్దాం. జిగ్ జాగ్ స్విచ్ బటన్ ని ప్రెస్ చేసి, స్టిచ్ విడ్త్ ని 4.5 కి, స్టిచ్ లెంగ్త్ ని 2 కి సెట్ చేసి కుట్టటం మొదలుపెట్టాలి. అవుటర్ సీమ్ తో మొదలుపెట్టాలి, ఒక కాలు పూర్తయ్యాక, దారం కట్ చేసుకోండి. చూసారా, కుట్లు ఎంత చక్కగా ఉన్నాయో? ఇప్పుడు ఇంకో కాలు కుట్టుకోవాలి. స్టడీగా కింది వరకు కుట్టి పూర్తి చేయాలి.

తరువాత, ఇన్నర్ సీమ్,పొడవు కుట్లులాగే కుట్టటమే . దీనికి జిగ్ జాగ్ కుట్లు వేయాలి, అయితే ఒకవైపు వేస్తే సరిపోతుంది. బాటమ్ నుండి కుట్టాలి, అలాగే ఇంకోవైపు మొత్తం కూడా కుట్టాలి. బావుంది కదూ

## స్టెప్ 4, వెయిస్ట్ బాండ్ ని సిద్ధం చేయటం









వెయిస్ట్ బాండ్ ఓపెన్ సైడ్ కి పిన్ పెట్టుకోవాలి. ఇప్పుడు మనం ఓపెన్ సైడ్ కి కుట్లు వేయాలి, అది మడతకి అపోజిట్ గా ఉంటుంది. ఫ్యాబ్రిక్ ని మీ ఉషా కుట్టుమిషన్ దగ్గరకు తీసుకువెళ్లండి, మిగిలింది పొడవుకుట్టువేయటమే, కాబట్టి కుట్టటం మొదలుపెట్టాలి. చివరి వరకు వచ్చినప్పుడు, దారం కట్ చేసుకోండి, అది ఈవిధంగా ఉంటుంది.

## స్టెప్ 5, వెయిస్ట్ బ్యాండ్ ని ప్యాంట్ కి అనుసంధానించటం













టేబుల్ మీద ప్యాంట్స్ పరుచుకోండి. ప్యాంట్స్ రాంగ్ సైడ్ మీవైపు ఉంటాయి. వెయిస్ట్ బాండ్ కోసం, వీడియోలో చూపించినట్టుగా సైడ్స్ సీమ్స్ ని మ్యాచ్ చేసుకోవాలి. ప్రతివైపు వ్యతిరేకదిశలో కుట్లు వేసేటప్పుడు కొంచెం జాగ్రత్తగా కుట్లు వేసుకోవాలి, ఆ తర్వాత మొత్తం బెల్ట్ ని సగానికి మడుచుకోవాలి. ఈ స్టెప్ కొంచెం గమ్మత్తుగా ఉంటుంది కానీ మీరు చెయ్యగలిగింది ఏమీలేదు.









దీన్ని సరిగ్గా చేస్తే, ఫ్యాబ్రిక్ కుట్లులేని సర్కిల్ మీ నడుంకి రెండింతలు ఉండాలి. సిద్ధంగా ఉన్న వెయిస్ట్ బ్యాండ్ ని తీసుకుని వెయిస్ట్ బ్యాండ్ కుట్టిన సీమ్ లైన్ ని ప్యాంట్స్ వెనక సీమ్ లైన్ కి మ్యాచ్ చేసుకోవాలి, రైట్ సైడ్ రైట్ సైడ్ వైపు ఉండాలి, పిన్ పెట్టుకోండి. ఫ్యాబ్రిక్ ని సాగదీసుకుని, ఇక్కడ చూపిస్తున్నట్టుగా మొత్తం సర్కిల్ కి లోపల పిన్ పెట్టుకోవాలి. ఇప్పుడు మనం పాయింటెడ్ సెక్షన్ ని కుట్టుకోవాలి.

కుట్టటం మొదలుపెట్టి బెల్ట్ మొత్తం కుట్టుకుంటూ పోవాలి. కుట్టేటప్పుడు పిన్స్ ని తీసేసుకోండి. మీకుట్లని పరిశీలించుకోండి, ఫ్రేయ్డ్ ఎడ్జెస్ ఉండటం గమనించండి. దీనికి జిగ్ జాగ్ కుట్లు వేసి చక్కని ఫినిషింగ్ ఇద్దాం. మరోసారి, జిగ్ జాగ్ స్విచ్ బటన్ ని ప్రెస్ చేసి, స్టిచ్  విడ్త్ ని 4.5 కి సెట్ చేసుకోండి, స్టిచ్ లెంగ్త్ ని 2 కి సెట్ చేసుకుని కుట్టటం మొదలుపెట్టాలి. మొత్తం కుట్టుకోవాలి. ఇప్పుడు ఎంతో అందంగా ఉందికదా?



## స్టెప్ 6 హెమ్ లైన్ ని పూర్తి చేయటం


మొత్తం మెషిన్ కుట్లు వేసిన తర్వాత, ఒక చిన్న బ్రేక్ తీసుకుని, బాటమ్ హెమ్ లైన్ ని మాన్యువల్ గా కుట్టుకోవాలి. ఒక సూది తీసుకుని, హెమ్ అలౌన్స్ ని సగానికి మడుచుకోవాలి, ఆ తర్వాత ఇక్కడ చూపిస్తున్నట్టుగా ఒక అంగుళం మడిచి కుట్టటం మొదలుపెట్టాలి. అంతా కుట్లు వేయాలి, మీ చేతిపని ఎలా ఉందో చూసుకోండి. కుట్లు ఈవిధంగా ఉండాలి. ఇదేవిధంగా ఇంకోవైపుకి కూడా చేయాలి.
మన కుట్టిన బెల్ట్ ఇంకా హెమ్ లైన్స్ ఈ విధంగా ఉండాలి. ప్యాంట్స్ ని తిరగేయండి, అబ్బా. మనం కుట్టేసాం. కొన్ని స్టెప్స్ లోనే స్టైలిష్ ప్యాంట్ సిద్ధమైంది. మీరు ఫ్యాబ్రిక్స్ తో, రంగులతో ప్రయోగాలు చేయవచ్చు, అద్భుతమైన స్టైల్స్ ని క్రియేట్ చేయొచ్చు, మీరు వేసుకున్న ప్యాంట్స్ చూసి మీ ఫ్రెండ్స్ అందరూ ఆశ్చర్యపోయేలా చేయవచ్చు. మీకు మా క్రియేషన్ నచ్చితే, మర్చిపోకుండా ఈ వీడియోని షేర్ చేయండి, లైక్ చేయండి, సబ్ స్క్రైబ్ చేయండి.

